జాతీయ తెలుగు దినపత్రిక



# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





సోమవారం 15 మే 2026 ◆ పేజీలు : 6

## వర్షాకాల అప్రమత్తతపై అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశాలు



**మహబూబ్‌నగర్, జూన్ 14 (ప్రజా జ్యోతి బ్యూరో)** జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, విపత్తు నిర్వహణ చర్యలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదివారం వెబెక్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆర్డీఓలు, డీఆర్డీఓ, ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్, విద్యుత్, ఇరిగేషన్, మిషన్ భగీరథ శాఖల ఎస్ఈలు, డీఈలు, ఈఈలు, ఏఈలు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో తహసీల్దార్లు డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారులుగా

మిగతా 2 లో...



# పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటా..!

- విజయ దేవరకొండ రష్మిక మందాన దంపతులు
- 180 మంది విద్యార్థులకు స్కాలర్షిప్ అందజేత



**నాగర్ కర్నూల్, జూన్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జన్మనిచ్చిన తల్లిదండ్రుల.. పుట్టిన గడ్డ రుణం తీర్చుకునే విధంగా చదువుతున్న విద్యార్థులకు చేయూతనిస్తామని, విజయ దేవరకొండ రష్మిక మందాన దంపతులు స్పష్టం చేశారు. ఆదివారం అచ్చంపేట నియోజకవర్గం లోని బల్మూరు మండల తుమ్మనిపేట గ్రామం సమీపంలో ఉన్న ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ప్రముఖ సినీ హీరో విజయ దేవరకొండ స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ తో కలిసి హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అచ్చంపేట నియోజకవర్గంలోని 45 ప్రభుత్వ పాఠశాల కు సంబంధించిన తొమ్మిదవ తరగతి పదవ తరగతి మొదటి రెండవ స్థానంలో ర్యాంకులు సాధించిన, విద్యార్థి విద్యార్థినీలకు మొదటి బహుమతి పదివేల 16 రూపాయలు రెండో బహుమతి 5వేల 16 రూపాయల చెక్కులను విజయ దేవరకొండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా సినీ హీరో

మిగతా 2 లో...

## మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

### జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS



**నారాయణపేట ప్రతినిధి జూన్ 14 (ప్రజా జ్యోతి)** నారాయణపేట జిల్లాలో మహిళలు, యువతులు, బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ షీ టీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ యూనిట్లు నిరంతరం పనిచేస్తున్నాయని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు, బాలికలు ఆకతాయిల వేధింపులు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గృహ హింస, లైంగిక వేధింపులు లేదా ఇతర ఏ విధమైన అన్యాయాలకు గురైనప్పుడు భయపడకుండా ధైర్యంగా పోలీసులను సంప్రదించాలని ఆయన కోరారు. విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థినులు బస్టాండ్లు, పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, కాలనీలు వంటి ప్రాంతాల్లో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్‌కు గురైనప్పటికీ, ఉద్యోగ మహిళలు తమ కార్యాలయాల్లో వేధింపులకు గురైనప్పటికీ వెంటనే షీ టీమ్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మహిళలు మరియు బాలికలపై జరిగే వేధింపుల విషయంలో ఎలాంటి రాజీ లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గృహహింసకు గురవుతున్న మహిళలు కూడా మౌనంగా బాధపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని, బాధితులకు అవసరమైన న్యాయం అందించేందుకు పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. మహిళల ఫిర్యాదులపై సత్వర స్పందనతో పాటు నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా షీ టీమ్స్ ఆధ్వర్యంలో గ్రామాలు, పట్టణాల్లో

మిగతా 2 లో...

## ప్రభుత్వ విప్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రాజెక్టు డైరెక్టర్ (ఐటీ)



**మహబూబ్‌నగర్, జూన్ 14 ( ప్రజా జ్యోతి బ్యూరో )** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం లోని విద్యుత్ సౌధను ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ (ఐటీ) శివాజీ, డీఈ ఆపరేషన్ (జడ్చర్ల) చంద్రమౌళి ప్రభుత్వ విప్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. అనంతరం విద్యుత్ శాఖకు సంబంధించిన

మిగతా 2 లో...

## తడిసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

- రైతులు అధైర్యపడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుంది
- జిల్లాలో యూరియా కొరత లేకుండా ఆన్‌లైన్ విధానంలో సరఫరా చేస్తాం
- పెద్దాపూర్, లక్ష్మాపూర్ వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



**అచ్చంపేట జూన్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని పెద్దాపూర్, లక్ష్మాపూర్ గ్రామాల్లో ఐకేపీ, మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆదివారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఇటీవల జిల్లాలో కురిసిన అకాల భారీ వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం పరిస్థితిని స్వయంగా పరిశీలించిన కలెక్టర్, రైతులకు ఎటువంటి నష్టం జరగకుండా వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శనివారం కురిసిన భారీ వర్షాలకు వరి ధాన్యం తడిసిన విషయం తన దృష్టికి వచ్చినందున కొనుగోలు కేంద్రాలను ప్రత్యక్షంగా సందర్శించినట్లు కలెక్టర్ తెలిపారు. తడిసిన ధాన్యాన్ని ఎక్కువ కాలం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచకుండా వెంటనే బాయిల్ మిల్లులకు తరలించాలని, ఇందుకోసం రవాణా ఏర్పాట్లను

మిగతా 2 లో...

## మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)

మహిళా భద్రత, సైబర్ నేరాల నివారణ, సామాజిక మాధ్యమాల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ తదితర సోషల్ మీడియా వేదికలను ఉపయోగించే సమయంలో అపరిచితులతో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని, ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మైనర్ బాలికలను వేధించడం, లైంగికంగా వేధించడం వంటి ఘటనల్లో సంబంధిత నిందితులపై పోక్సో చట్టం కింద కఠిన కేసులు నమోదు చేసి చట్టప్రకారం శిక్షించేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయలేని మహిళలు, బాలికలు లేదా వారి కుటుంబ సభ్యులు షీ టీమ్ ఫోన్ నెంబర్ 8712670398 లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు .

## పుట్టిన గడ్డా రుణం తీర్చుకుంటా..!



(మొదటి పేజీ తరువాయి...)

విజయ దేవరకొండ మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల ఆదేశాల మేరకు పుట్టిన ఊరు రుణం తీర్చుకునే విధంగా, అభివృద్ధి సామాజిక కార్యక్రమంలో భాగంగానే తమ ట్రస్టు ద్వారా విద్యార్థులకు నేడు స్కాలర్షిప్లు అందజేయడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో నాగర్కర్నూల్ జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు మా సమస్త ద్వారా పలు సంక్షేమ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తామని విజయ దేవరకొండ స్పష్టం చేశారు. అదేవిధంగా ఉత్తమ నటి ప్రముఖ హీరోయిన్ రష్మిక మందాన మాట్లాడుతూ తమ సొంత మామ అత్తగారి ఊర్లో విద్యలో ప్రావీణ్యం సాధించిన విద్యార్థినులకు స్కాలర్షిప్ లో అందించడం సంతోషాన్నిచ్చిందని ఆమె స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ నిబద్ధతతో ఏకాగ్రతతో లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు హీరోయిన్ రష్మిక మందాన సూచించారు. తమ సొంత గ్రామానికి ప్రముఖ హీరో హీరోయిన్ రావడం ద్వారా అచ్చంపేట నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో విజయ దేవరకొండ తల్లిదండ్రులు మాధవి గోవర్ధన్ రావు, స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ, డీఈఓ రమేష్ కుమార్, ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు విద్యార్థినిలు అన్ని పార్టీల శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**నాగర్ కర్నూల్ జూన్ 14( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన తాడెం వెంకటయ్య విషయాన్ని తెలుసుకొని, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుమాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ ఆయన ఇంటి వద్ద సందర్శించి, కుటుంబ సభ్యులకు పరామర్శించి మనోధైర్యం నింపారు, కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన భరోసా కల్పించారు. ఆయన వెంట నాయకులు శంకర్ మాదిగ బిజెపి శ్రేణులు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు

# తడిసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి





(మొదటి పేజీ తరువాయి...)

వేగవంతం చేయాలని సివిల్ సప్లైస్, ఐకేపీ, మెప్మా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో ధాన్యం నిల్వలు, తేమ శాతం, తూకం ప్రక్రియ, హమాలీల ఏర్పాటు, రవాణా సదుపాయాలు, రైతులకు అందిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. వర్షాల కారణంగా ధాన్యం నాణ్యత దెబ్బతినకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే అదనపు టార్పాలిన్లు, కవర్లు ఏర్పాటు చేసి ధాన్యాన్ని రక్షించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం రైతులతో సమావేశమైన జిల్లా కలెక్టర్ వారి సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో ధాన్యం తడవడం, కొనుగోలు ప్రక్రియ ఆలస్యమవుతుందనే ఆందోళన రైతుల్లో కనిపించడంతో వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఎవ్వరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రైతుల శ్రమ వృథా కాకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు, జాప్యాలు జరగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఎక్కువసేపు వేచి ఉండకుండా వేగవంతంగా తూకాలు నిర్వహించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే బాయిలర్ మిల్లులకు తరలించాలని సూచించారు. రైతులకు చెల్లింపులు కూడా సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా రైతులు ఈ వర్షాకాల సాగు సీజన్‌కు అవసరమైన యూరియా ఎరువుల లభ్యతపై కొరత లేకుండా చూడాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. గతంలో కొన్ని ప్రాంతాల్లో యూరియా కోసం ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఈసారి ముందస్తు చర్యలు తీసుకోవాలని రైతులు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. రైతుల విజ్ఞప్తిపై స్పందించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, జిల్లాలో యూరియా కొరత తలెత్తకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆన్‌లైన్ విధానంలోనే యూరియా పంపిణీ జరిగేలా వ్యవసాయ శాఖ ద్వారా ప్రత్యేక కార్యాచరణ..రూపొందిస్తున్నామని చెప్పారు. అవసరమైన నిల్వలను ముందుగానే సమకూర్చి ప్రతి రైతుకు సకాలంలో ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాగు సలహాలు అందించడంలో నిర్లక్ష్యం వహించవద్దని కలెక్టర్ సూచించారు. ఈ వర్షాకాల వ్యవసాయ సీజన్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని, రైతులకు అవసరమైన సేవలు గ్రామ స్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు.రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న కలెక్టర్, రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, కొనుగోలు కేంద్రాల నిర్వహణలో ఎటువంటి లోపాలు చోటుచేసుకోకుండా జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తోందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నరసింహా రావు, ఉప్పునుంతల మండలం తాహసిల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ, సివిల్ సప్లైస్ శాఖ, ఐకేపీ, మెప్మా అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు ఉన్నారు.

## వర్షాకాల అప్రమత్తతపై అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశాలు

(మొదటి పేజీ తరువాయి...)

వ్యవహరించాలని సూచించారు. గత వర్షాకాలంలో ఎదురైన సమస్యలు, వాటి పరిష్కారాలు, ఈ ఏడాది తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండల స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. ఏ సమస్య తలెత్తినా వెంటనే స్పందించి పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. వర్షాకాలంలో ప్రజలకు అవసరమైన సూచనలు అందించేందుకు గ్రామ, మండల స్థాయి అధికారుల సంప్రదింపు నంబర్లు అందుబాటులో ఉంచాలని, ప్రతి రెండు రోజులకు ఒకసారి గ్రామాల్లో టామ్‌టామ్ ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే మండలాల్లో గజ ఈతగాళ్ల వివరాలను ఫోన్ నంబర్లతో సిద్ధంగా ఉంచి, అత్యవసర పరిస్థితుల్లో వారి సేవలను వినియోగించి ప్రాణనష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. వర్షపు నీరు రోడ్లపై ప్రవహించే ప్రాంతాలు, కాజ్‌వేలు, ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని చెప్పారు. గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు, వైర్లు దెబ్బతిన్నట్లయితే సంబంధిత అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టేలా తహసీల్దార్లు పర్యవేక్షించాలని సూచించారు. సోమవారం నుంచి పాఠశాలలు ప్రారంభం కానున్నందున పాఠశాల పరిసరాలను పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రంగా ఉంచేందుకు ఎంపీడీఓలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి మండలంలో ఎంపీడీఓ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, గ్రామాల నుంచి వచ్చే సమాచారాన్ని మండల, డివిజన్ స్థాయి అధికారులకు వెంటనే చేరవేసే విధంగా వ్యవస్థను సిద్ధం చేయాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ హెచ్చరించారు.

## అశాస్త్రీయ వేతన సవరణను వెనక్కి తీసుకోవాలి సిఐటియూ




**గద్వాల ప్రజా జ్యోతి జూన్ 14:**రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాల సవరణ అశాస్త్రీయమని,కార్మికుల జీవన పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకుందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరరావు విమర్శించారు.గద్వాలలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ కనీస వేతనం రూ.26,000 ప్రకటించాలని,కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.జూన్ 20న మహబూబ్‌నగర్‌లో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలకు కార్మికులు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ,జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రాజెక్టు డైరెక్టర్ (ఐటీ)

(మొదటి పేజీ తరువాయి...)

పలు అంశాలపై చర్చించారు. జిల్లాలో విద్యుత్ సరఫరా, సేవల మెరుగుదల, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై అభిప్రాయాలు పంచుకున్నారు. ప్రజలకు ఎలాంటి అంతరాయాలు లేకుండా విద్యుత్ సేవలు అందించేందుకు శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా చర్చించినట్లు తెలిపారు. విద్యుత్ రంగ అభివృద్ధి, వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని వారు ప్రస్తావించారు.

# శ్రీ ఉమామహేశ్వరున్ని దర్శించుకున్న కలెక్టర్

- కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు
- ఆశీర్వాదాలు అందజేసిన ఆలయ అర్చకులు





**అచ్చంపేట జూన్ 14( ప్రజా జ్యోతి )** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని ప్రముఖ పుణ్య క్షేత్రం, ప్రకృతి సోయగాల నడుమ వెలసిన శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న కలెక్టర్‌కు దేవస్థాన అర్చకులు, ఆలయ అధికారులు..సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఘనంగాఆహ్వానించారు.అనంతరం కలెక్టర్ కుటుంబ సమేతంగా ఆలయంలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి వారిని, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వేద మంత్రోచ్చారణల నడుమ నిర్వహించిన ప్రత్యేక అర్చనలు, అభిషేక పూజలలో పాల్గొని జిల్లాలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం అభివృద్ధి చెందాలని, జిల్లా అన్ని రంగాల్లో మరింత పురోగతి సాధించాలని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కలెక్టర్ తల్లిదండ్రులు ,కుటుంబ సభ్యులకు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం శాలువాతో సత్కరించి ఆలయ విశిష్టత, చారిత్రక ప్రాధాన్యం, ఆధ్యాత్మిక వైభవం గురించి వివరించారు. నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన ఈ క్షేత్రం దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిందని, ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు ఇక్కడికి తరలి వచ్చి స్వామివారి ఆశీస్సులు పొందుతారని అర్చకులు వివరించారు. దర్శనం అనంతరం కలెక్టర్ ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలను పరిశీలించి భక్తులకు అందుతున్న సౌకర్యాల గురించి ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చేపడుతున్న చర్యలపై వివరాలు సేకరించారు. ఆలయ పరిసరాల్లో నెలకొన్న ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఆస్వాదిస్తూ కొంతసేపు గడిపారు. ప్రకృతి అందాలు, ఆధ్యాత్మిక ప్రశాంతత, చారిత్రక వైభవానికి ప్రతీకగా నిలిచిన శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం సందర్శన కలెక్టర్ కుటుంబ సభ్యులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాంటేస్సోరి విద్యా సంస్థ పై చర్యలేవి

- అనధికారికంగా వసతిగృహం నడుపుతున్న మాంటేశ్వరి విద్య సంస్థ పై జిల్లా విద్యాశాఖ అధికారి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి ) జూన్ 14:** జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ మండల పరిధిలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాల మాంటేశ్వరి స్కూల్ యజమాన్యంఅనధికారికంగా వసతి గృహం నడుపుతున్న కూడా జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం గద్వాల జిల్లా అధ్యక్షుడు బి.నరసింహ ప్రధాన కార్యదర్శి జి. రాజు ప్రశ్నించారు. మాంటేశ్వరి వసతి గృహంలో జరుగుతున్న అక్రమాలు విద్యా శాఖ అధికారుల పాత్ర అనే అంశంపై ఈనెల 16న మంగళవారం రోజు ఉదయం 10గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం అల్లంపూర్ కెవిపిఎస్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వసతి గృహం నడుపుతున్న యాజమాన్యం ఇస్తున్న కాసులకు కక్కుర్తి పడి అటువైపు విద్యాశాఖ అధికారులు కన్నెత్తి కూడా చూడడం లేదని విమర్శించారు.మాంటేశ్వరి పాఠశాలలో వసతి గృహానికి అనుమతి ఇవ్వలేదని విద్యాశాఖ అధికారులు చెబుతున్న వసతి గృహం పేరుతో విద్యార్థుల నుండి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న విద్యాశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని అన్నారు.మండల విద్యాశాఖ అధికారి పర్యవేక్షణ లేకపోవడం వల్ల పాఠశాలను వారికి ఇష్టం వచ్చినట్లు అడ్డగోలుగానడుపుతున్నారని అన్నారు గత 3రోజులుగా వసతి గృహంపై పత్రికలలో సోషల్ మీడియాలో వివాదం జరుగుతున్న చర్యలు తీసుకోవడానికి మండల విద్యా శాఖ అధికారి భయపడుతున్నారని అన్నారు.ఉపాధి ఉద్యోగాలలో తెలంగాణ లో ఉన్న స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అడ్డగోలుగా వసూలు చేస్తున్న ఫీజులనునియంత్రించాలని వసతి గృహంలో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ చేయాలని విధుల నుండితొలగించిన ఉద్యోగులను కార్మికులను తిరిగి తీసుకోవాలని విద్యా హక్కు చట్టం ప్రకారం 25 శాతం సీట్లు నిరుపేద విద్యార్థులకు కేటాయించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఈ నెల 16న జరిగే రౌండ్ టేబుల్ సమావేశంలో విద్యార్థి ఉద్యోగ కార్మిక రైతు సామాజిక సంఘాలు ప్రజా సంఘాలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు మేధావులు ప్రజలు పాల్గొని రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా వెంకటేష్ గౌడ్ నియామకం



**నారాయణపేట ప్రతినిధి జూన్ 14 (ప్రజా జ్యోతి )** నారాయణపేట కాంగ్రెస్ పార్టీ జిల్లాలో వివిధ మండలాల అధ్యక్షులతో పాటు నారాయణపేట పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నియమించింది నారాయణపేట పట్టణానికి చెందిన వెంకటేష్ గౌడ్ ను కాంగ్రెస్ పార్టీపట్టణ అధ్యక్షుడిగా నియమించింది, దీంతో చాలామంది యువత కాంగ్రెస్ పార్టీలో యువతకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు అలాగే కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా నియమించినందుకు, పార్టీకి పెద్దలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పిసిసి మహేష్అధ్యక్షుడు కుమార్,ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి కు,ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,తనపై నమ్మకం ఉంచి పదవిని ఇచ్చినందుకు బాధ్యతగా నిర్వర్తించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## వర్షపు నీటితో చెరువును తలపించిన బస్టాండ్ పరిసరాలు



**మహమ్మదాబాద్, జూన్ 14 (ప్రజా జ్యోతి )** ఆదివారం కురిసిన భారీ వర్షానికి మహమ్మదాబాద్ గ్రామంలోని బస్టాండ్ పరిసర ప్రాంతాలు చెరువును తలపించేలా జలమయమయ్యాయి. రహదారులు, వీధుల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో మురుగు కాలువల్లో చెత్త పేరుకుపోవడం వల్ల వర్షపు నీరు సక్రమంగా వెళ్లక నిల్వ ఉండిపోయిందని కాలనీ వాసులు తెలిపారు. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో పాటు పారిశుద్ధ్య సమస్యలు కూడా తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో వీధులు, మురుగు కాలువల్లో నీరు నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. కాలువలను శుభ్రపరచి నీటి పారుదల సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## వ్యవసాయ కూలీల హక్కుల కోసం జూన్ 20 సభను విజయవంతం చేయండి

- సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి




**విపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం మహబూబ్ బాషా అధ్యక్షతన పార్టీ మండల కార్యాలయంలో నిర్వహించారు ఈ సభకు ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి బడ్జెట్లో కోత విధించడం జరిగింది. పథకం పేరు మార్చి రోజుకు రెండుసార్లు ఫోటోలు దింపే పద్ధతి వల్ల కూలీలు చాలా ఇబ్బందులు గురవుతున్నారు. పాత పద్ధతిలోనే ఈ వ్యవస్థ ఉండాలని 200 రోజులు పని దినాలు రోజుకు 600 కూలి ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. ఉపాధి కూలీ సమస్యలపై వ్యవసాయ కార్మిక సంఘం దేశవ్యాప్తంగా పోరాటం చేస్తుందని, ఈ సందర్భంలోనే మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు జూన్ 20, 21, 22వ తేదీల్లో నిర్వహించడం జరుగుతుంది. జూన్ 20న రాష్ట్ర స్థాయి బహిరంగ సభ ఉంటుంది, ఈ సభకు ముఖ్యఅతిథిగా త్రిపుర మాజీ ముఖ్యమంత్రి సిపిఎం పొలిటి బ్యూరో సభ్యులు మాణిక్ సర్కార్ హాజరవుతున్నారు కాబట్టి, ఈ సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. వర్షాకాలం ప్రారంభమైన నేటికీ గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలలో వడ్లు ఇంకా కొనుగోలు కాక పోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు, యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి, రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని మండల కమిటీ సమావేశంలో నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మహబూబ్ పాషా, రవిప్రసాద్, మండల నాయకులు వి కృష్ణయ్య, ఆశన్న, ఈశ్వర్, సిహెచ్ వెంకటయ్య, ఖాజా హుస్సేన్, నిరంజన్, బాల గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి పాలమూరు జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఆనంద్ కుమార్ గౌడ్ ఎన్నిక



**మహబూబ్‌నగర్, జూన్ 14 ( ప్రజా జ్యోతి బ్యూరో )** తెలంగాణ యోగ అసోసియేషన్, తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, జిల్లా యువజన క్రీడా ప్రాధికార సంస్థ, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సౌజన్యంతో మహబూబ్‌నగర్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన సమావేశంలో ఉమ్మడి పాలమూరు జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఆనంద్ కుమార్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను అధ్యక్షుడిగా ఎన్నుకుని బాధ్యతలు అప్పగించిన కమిటీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన విశ్వాసానికి తగిన విధంగా ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా యోగ అభివృద్ధికి, యువతలో యోగపై అవగాహన పెంపొందించేందుకు, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొని సహకరించిన మాజీ అధ్యక్షుడు కె. రాములు, ఎన్నికల అబ్జర్వర్ చెన్న వీరయ్య, మాజీ ప్రధాన కార్యదర్శి బాలరాజు, పతంజలి యోగ సమితి యోగ నిర్వాహకుడు పాండురంగం, విశ్రాంత క్రీడాధికారి రమేష్ కుమార్, విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ చంద్రశేఖర్, డైరెక్టర్ సూర్యప్రకాశ్, అసిస్టెంట్ పోలీస్ సబ్ఇన్‌స్పెక్టర్ కిషన్ దాస్, ఫిజికల్ డైరెక్టర్ అరుణ, రాష్ట్ర పీఈడీ అధ్యక్షుడు దోమల నిరంజన్‌తో పాటు పలువురు ప్రముఖులు, యోగ గురువులు, శ్రేయోభిలాషులు పాల్గొని తమ ఆశీస్సులు అందజేశారు. అసోసియేషన్ సభ్యులు, యోగ గురువులు, మిత్రులు తనకు అందించిన సహకారం మరువలేనిదని, యోగను గ్రామీణ స్థాయి వరకు విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతానని ఆనంద్ కుమార్ గౌడ్ తెలిపారు.

## ఖాజా మయినుద్దీన్ జన్మదిన వేడుకలు



**అడ్డాకుల, జూన్ 14 ( ప్రజా జ్యోతి )**అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన సనా ట్రేడర్స్ అధినేత, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు ఖాజా మయినుద్దీన్ జన్మదిన వేడుకలను ఆదివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాజా మయినుద్దీన్ ను శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ సమాజ సేవకుడిగా, ప్రజా సేవకుడిగా మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. రాజకీయ రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేయాలని పార్టీ నాయకులు, యువకులు అభిలషించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అడ్డాకుల మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు కాజాగౌరి, అడ్డాకుల గ్రామ ఉపసర్పంచ్ సాయి సాగర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు బొడ్డు రమేష్, మహేష్‌యాదవ్, జంగీర్, గోరి బాలరాజు, నిరంజన్, గోరి శ్రీనివాస్ యాదవ్, లతీఫ్, పాషా, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థులఆత్మీయ సమ్మేళనం




**నారాయణపేట ప్రతినిధి జూన్ 14 ప్రజా జ్యోతి** నారాయణపేట జిల్లా కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్ హాల్లో నారాయణపేట పట్టణంలోని ప్రభుత్వ అభ్యసన పాఠశాల 2004–05 పూర్వ విద్యార్థులు ఆదివారం ఒకే వేదికపై కలుసుకుని ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఒకే తరగతి గదిలో చదువుకొని వివిధ ఉద్యోగాలు వ్యాపార రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు 21 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలవడంతో అలనాటి తీపి జ్ఞాపకాలు నెమరు వేసుకుని ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి ఆశీస్సులుపొందారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆద్యాంతం అత్యంత ఉత్సాహ భరితంగా కొనసాగింది. తమకు చదువు నేర్పిన ఉపాధ్యాయ బృందం అంబదాస్, ఆంజనేయులు, వినోద్ కుమార్, అనురాధ, శశికళ, హిమాన్షు కుమార్ తో పాటు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవానికి మాజీ జెడ్పీటీసీకి ఆహ్వానం



**అడ్డాకుల, జూన్ 14 ( ప్రజా జ్యోతి )**దేవరకద్ర నియోజకవర్గంలోని అడ్డాకుల మండలం సుంకరాంపల్లి గ్రామంలో ఈ నెల 18న నిర్వహించనున్న బొడ్రాయి, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమానికి అడ్డాకుల మండల మాజీ జెడ్పీటీసీ నల్లమటి రాజశేఖర్ రెడ్డిని గ్రామస్తులు ఆదివారం మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. గ్రామంలో బొడ్రాయి, పోచమ్మ దేవత, రాయికంటి ఎల్లమ్మ దేవత బలిపీఠం, ధ్వజస్తంభం నూతన ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు.మహోత్సవ నిర్వహణకు మాజీ జెడ్పీటీసీ నల్లమటి రాజశేఖర్ రెడ్డి విరాళం అందించి సహకారం అందించారు. గ్రామంలో జరగనున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకుడు కందూర్ రమేష్, సుంకరాంపల్లి గ్రామ సర్పంచ్ ఆకుల ముని రవి, మాజీ సర్పంచ్ నాగరాజు, భీమన్న, రాములు, మన్నెంకొండ, పులివెందుల కృష్ణయ్య, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శిలాఫలకాలకే పరిమితమైన అమరగిరి రోడ్డు నిర్మాణం పనులు ఎప్పుడు చేపడతారు

- **భారతీయ జనతా పార్టీ అమరగిరి గ్రామ వార్డు సభ్యులు భరత్ యాదవ్**





**కొల్లాపూర్ జూన్ 14 ప్రజా జ్యోతి** కొల్లాపూర్ నియోజక వర్గం కొల్లాపురం మండలం పరిధిలో ఉన్న అమరగిరి రోడ్డు శిలవ పథకానికి అంకితం రోడ్డు నిర్మాణం ఎప్పుడు చేపడతారని అమరగిరి గ్రామ ప్రజలు ఎదురుచూపులు. అమరగిరి గ్రామ ప్రజలుసంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకోండి లేని పక్షంలో మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు పర్యటనల్లో అడ్డుకునేందుకు సిద్ధం గా అమరగిరి ప్రజలం ఉన్నాం.కొల్లాపూర్ మండలం అమరగిరి గ్రామంలో పాలమూరు రంగారెడ్డి నిర్మాణ పనుల కోసమని అమరగిరి గ్రామంలో ఉన్నటువంటి కృష్ణా నది నుండి ప్రాజెక్టుకు కావాల్సిన నల్ల వండ్రు మట్టిని తరలించుకొని ప్రాజెక్టును నిర్మించుకున్నారు కానీ ఏదైతే ప్రాజెక్టు నిర్మాణ సంస్థ ఉందో ఆ సంస్థ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణ పనుల కోసం మా గ్రామం నుంచి నల్ల వండు మట్టిని తరలించే క్రమంలో గ్రామానికి రోడ్డు గ్రామంలో ఆంజనేయ స్వామి టెంపుల్ శివాలయం టెంపుల్ చెరువు కట్ట మరమ్మతు చేపడతారని హామీ ఇవ్వడం జరిగింది కానీ ఇంతవరకు అతి గతి లేదు. కానీ ఫిబ్రవరి 8– 2025 నాడు శంకుస్థాపన చేసిన ఇప్పటివరకు 1KM కిలోమీటర్ మాత్రమే నిర్మాణం జరిగింది మా గ్రామ ప్రజలు ప్రభుత్వానికి మా గ్రామానికి ఇచ్చిన హామీలు వట్టి హామీలు గానే ఉన్నాయి.ఇప్పటికైనా సంబంధిత ప్రాజెక్టు నిర్మాణ వ్యవస్థ మరియు స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక చొరవ తీసుకొని గతంలో మా గ్రామానికి ఇచ్చినంటి హామీలను వెంటనే నెరవేర్చాలని మరియు కొల్లాపూర్ అటవీ కార్యాలయం నుండి అమరగిరి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు క్రాస్ రోడ్ వరకు వేస్తున్న రోడ్డును అక్కడి వరకే కాకుండా అమరగిరి గ్రామ వరకు వేసి గ్రామానికి రాకపోకల ఇబ్బందులు లేకుండాచేయాల్సిన పూర్తి బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులపై రోడ్డు కు సంబంధిత అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రోడ్డు వేయని పక్షంలో కొల్లాపూర్ కి మంత్రి ఎప్పుడు వచ్చినా పర్యటనల్లో భాగంగా వారిని అడ్డుకోవడం ఖాయమని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. మరొక్క మారు మంత్రి జూపల్లి కృష్ణారావు కి వారు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తున్నాం వచ్చింది వర్షాకాలం ముందే అమరగిరి నుంచి స్కూల్ కి వెళ్లడానికి కొల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లడానికి బస్సు రావడానికి కూడా ఇబ్బందికరంగా ఉంది, అదేవిధంగా అనారోగ్య సమస్యలు వస్తే గర్భిణీ స్త్రీలు వృద్ధులు కొల్లాపూర్ ప్రభుత్వ దావకార్లకు తీసుకువెళ్లాలి అంటే రోడ్డు చాలా దారుణంగా ఉంది.చెంచులకు భూమి చేసుకోవడానికి పట్టాలు ఇచ్చారు కానీ ఫారెస్ట్ అధికారులు భూమిని చేసుకొనివ్వట్లేదు దీనిపైన కూడా మంత్రి హామీ ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

## పెద్దమారూర్ లో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

- **35 ఏళ్ల తర్వాత కలుసుకున్న స్నేహితులు..**
- **మళ్లీ గుర్తొచ్చిన పాఠశాల జ్ఞాపకాలు**








**చిన్నంబావి జూన్ 14 (ప్రజాజ్యోతి)**–కొన్ని సంవత్సరాల కిందట చదువుకొని వివిధ ప్రాంతాలలో వెళ్ళిన వారు, ఒకచోట చేరి తమ జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకున్న వైనంలో పూర్వ విద్యార్థులుగా గురువులను కలవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని పూర్వ విద్యార్థులు, గురువులు పేర్కొన్నారు.చిన్నంబావి మండలం పెద్దమారూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990–1991 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మాజీ రాష్ట్రపతి, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణవిగ్రహాన్నిపూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసి తమ గురువుల సమక్షంలో ఆవిష్కరించారు.అనంతరం 40 మంది పూర్వ విద్యార్థులు, 6 మంది ఉపాధ్యాయులు ఒకే వేదికపై కలుసుకుని తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.ఆనాటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ మా వద్ద విద్యను అభ్యసించి వివిధ హోదాలలో, ఉద్యోగం వ్యాపార సంస్థలలో ఉంటూ ఒక అమూల్యమైన రోజుగా ఈ అపూర్వ విద్యార్థుల కలయిక సమ్మేళనం అనేది మా జీవితంలో మరిచిపోని రోజు అని వారు తెలిపారు. తదుపరి పాత రోజుల్లో విద్యార్థులతో ఉన్న తీరును వారు గుర్తు తెచ్చుకొని, తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. తదుపరి పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము నేర్చుకున్న ఈ పాఠశాల మాకు ఒక మంచి మార్గదర్శకం అయిందని, మా గురువులు యొక్క విద్య ద్వారా, ఆశీస్సుల ద్వారా మా జీవితాన్ని సుఖవంతంగా ఉండేటట్లు జరగడం మా పూర్వజన్మసుకృతం అని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆ కాలంలో గురువుల వద్ద విద్యార్థులు చేసిన తీపి గుర్తులను వారు గుర్తు తెచ్చుకొని తమ ఆనందాన్ని వేదిక ద్వారా అందరికీ అందించిన వైనం విశేషంగా ఆకట్టుకుంది అని తెలిపారు. అంతేకాకుండా పాఠశాల ఔన్నత్యాన్ని, పూర్వ విద్యార్థులుగా మమ్ములను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన పాఠశాలకు, ఉపాధ్యాయులకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని వారు తెలిపారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధిలో తాము కూడా భాగస్వాములు అవుతామని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ శెట్టి జగ్గారి శ్రీనాథ్ రెడ్డి,కృపాకర్ గౌడు, నాగశేషులు, నరహరి, మంజులత, లక్ష్మీ దేవమ్మ యశోద దీపిక తదితరులు మాట్లాడుతూ,పూర్వ విద్యార్థులు పాఠశాల రోజుల నాటి అనుభవాలు, ఆటపాటలు, సరదా సంఘటనలను గుర్తు చేసుకుంటూ ఉద్వేగానికి లోనయ్యారు. “ఒరేయ్ ఎలా ఉన్నావ్” అనే పలకరింపుతో ప్రారంభమైన ఈ సమ్మేళనం, "వచ్చే ఏడాది మళ్ళీ కలుద్దాం" అనే మాటతో ముగిసింది.ఈ కార్యక్రమంలో సుమారు నలభై మంది విద్యార్థులకు పైగా పూర్వ విద్యార్థులతో పాటు అప్పటి ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిటైర్డ్ ఉపాధ్యాయులు అప్పగారి నరసింహా రెడ్డి, రిటైర్డ్ టీచర్ మోహన్, జగ్గారి వెంకట్ రెడ్డి, లంబ నరసింహారెడ్డి, వెంకట్రామ్ రెడ్డి , అటెండర్ బోజ్జన్న, పూర్వ విద్యార్థులు ప్రకాష్ శెట్టి, జగ్గారి శ్రీనాథ్ రెడ్డి, కృపాకర్ గౌడ్, మోహన్ రావు, మహేష్‌రావు, మంగలి రాధాకృష్ణ, బీముడు, వర్ధ రెడ్డి, వున్నా రెడ్డి, డి నాగశేషులు, కే స్వాములయ్య, గడ్డం నరహరి, జి నరసింహ, లక్ష్మణ్,శేఖర్ నాయుడు, ఎండి కరీం, పర్వీద్, పాండు, రామచంద్రయ్య, జి మధు, మంజులత,కృష్ణవేణి,జ్యోతి, దీపిక, గణమ్మ, ఎండి సాదిత,యశోద,లక్ష్మీదేవమ్మ, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.


# 6 గ్యారంటీలు 60 అబద్ధాలతో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- **బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు కారంగి బ్రహ్మయ్య**












**కొల్లాపూర్ జూన్ 14 ప్రజా జ్యోతి** కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేస్తే మూడు సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వం మెనీ పోస్టులు ఉన్న 420 హామీలను ఒక్క హామీని కూడా ప్రజలకు అందలేదని కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం పైన ధ్వజమెత్తారు. పెంట్లవెల్లి మండల కేంద్రం తన నివాసంలో ప్రజా జ్యోతి పత్రిక ఇంటర్వ్యూలో ముఖాముఖి భారత రాష్ట్ర సమితి పార్టీ నగర్ కర్నూల్ జిల్లా యువ నాయకులు కారంగి బ్రహ్మయ్య. పులకరించే పుడమి తల్లి భూమి తొలకరి చినుకులు వర్షాలు కురుస్తున్నాయి రైతులు పొలాలను చదును చేసుకుని విత్తనాలు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ఆరు గ్యారంటీలు 60 అబద్ధాలు 420 హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసి గద్దెను ఎక్కి కూర్చున్న ముఖ్య మంత్రి అనుమల రేవంత్ రెడ్డి, ప్రజా పాలన ప్రభుత్వంలో రైతులకు రైతుబంధు లేదు. మహిళలకు 2,500 గుండు సున్నా, గతంలో నాలుగు వేల పెన్షన్ వస్తున్న పెన్షన్లకు 2000 ఆడ్ చేసి 6,000 కు పెంచి ఇస్తామన్నా మాట ఎక్కడ.

**రాష్ట్రంలో రైతులకు ....**అసైన్మెంట్ ల్యాండ్ భూమికి పట్టాలు ఎక్కడ పరంపోగు లవని భూములకు పట్టాలు ఎక్కడ, రైతులు పాసుబుక్కులకు అప్లికేషన్ దరఖాస్తులు పెట్టుకొని ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ ఆర్డీవో ఆఫీస్ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న రైతులను పట్టించుకోని రెవెన్యూ అధికారులు, గ్రామాలలో రైతులు పొలాలలో విత్తనాలు వేసుకునే సమయం ఆసన్నమైనది కానీ రైతులకు రైతుబంధు లేదు రైతు రుణమాఫీ రాలేదని గ్రామాలలో రైతులు ఆవేదనలు వ్యక్తం, మొన్నటి దాకా పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయక రైతులను హరిగోశలు పెడుతున్న ప్రజాపాలన ప్రభుత్వం. ఇప్పుడు మళ్లీ తొలకరి వర్షాలు కురిసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని రైతులకు సకాలంలో యూరియా బస్తాలు అందించాలని ప్రజాపాలన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్న రైతుల కోసం ఒక్క పథకాన్ని అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాణం లేని శవంతో సమానమని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు, కొల్లాపూర్ తాలూకాను 30 సంవత్సరాలలో ఐదు సంవత్సరాలు తీసేస్తే 25 సంవత్సరాలుగా కొల్లాపూర్ నియోజక వర్గాన్ని పరిపాలిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, కొల్లాపూర్లో ఉన్న గ్రామం అభివృద్ధి జరిగినదో చెప్పాలని మంత్రిని ప్రజల తరుపున ప్రశ్నించారు. భూమి పూజ పేర్లతో పేపర్లో ఫోటోలు టీవీలో పోజులు ఇచ్చి ఫోటోలు దిగడం అడ్వటైజ్మెంట్ ప్రచారం చేసుకోవడం తప్ప, ఒక్క గ్రామాన్ని కూడా అభివృద్ధి చేసిన దాకాలు ఎక్కడా లేవని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలు ప్రశ్నించారు. పాలమూరు ప్రాజెక్టులను పరిశీలన చేయడానికి వచ్చిన ముఖ్యమంత్రి అనుమల రేవంత్ రెడ్డి కొల్లాపూర్ నియోజకవర్గానికి వచ్చి సోమశిల గ్రామంలో మృగ వాణిలో బస చేసి మరోసారి రోజున తిరిగి వెళ్ళిపోయారు, ఎక్కడ ఉన్న స్థానిక ప్రజలు రైతులు ముఖ్యమంత్రి ఎందుకు వచ్చారు అన్న విషయాన్ని చర్చలుగా మాట్లాడుకున్నారు.కొల్లాపూర్ కు వచ్చిన ముఖ్యమంత్రి కొల్లాపూర్ అభివృద్ధి చేసే విధంగా వరాల జల్లు ప్యాకేజీలు ఇస్తారు అని ఆశతో ఎదురుచూసిన కొల్లాపూర్ తాలూకా ప్రజా ప్రతినిధులు ప్రజల అందరి ఆశలు నిరాశలుగా మిగిలిపోయాయి, ప్రజలు తీవ్రంగా ప్రజా పాలన ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా వ్యక్తం చేస్తున్న సంగతి గ్రామాలలో ప్రజా ప్రతినిధులకు తెలిసిన విషయం, అయినా ప్రజాపాలన ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులు తెలిసి తెలియనట్లు గ్రామాలలో డ్రామాలు యాక్టింగ్ లు చేస్తున్నారు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ పతనం తప్పదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.98 జీవో ఉద్యోగాలకు అప్లై చేసుకున్న నిర్వాసితులకు జటప్రోలు గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూలు భూమి పూజ చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి అనుమల రేవంత్ రెడ్డి వచ్చి బహిరంగ సభలో నిర్వాసితులకు ఉద్యోగాలు నష్ట పరిహారాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు, అనంతరము మంత్రు ఎమ్మెల్యేల ఇంటి చుట్టూ నిర్వాసితులు ఉద్యోగాల కొరకు నష్టపరిహారాల కొరకు ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి అలిసిపోయిన వలస పోయి చివరికి ప్రాణాలు కోల్పోయిన నిర్వాసితులు.30 సంవత్సరాల నుండి జర్నలిజంలో కొనసాగుతున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పి వాళ్లను మోసం చేసిన ప్రజా పాలన ప్రభుత్వ. గాడి తప్పిన ప్రభుత్వాన్ని గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తే బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టి గ్రామాలలో కార్యకర్తలను భయాందోళనకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, బొంద పెట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.

# లివర్ వ్యాధితో బాధపడుతున్న విక్టర్ కి సోషల్ రెస్పాన్సిబిలిటీ టిం సహాయం



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 14:** జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం గోపాల్ దీన్నే గ్రామానికి చెందిన మల్దకంటి తండ్రి దేవరాజు విక్టర్ అనే బాబుకి (4సంవత్సరాలు నుండి లివర్ వ్యాధితో బాధపడుతున్నారు. గత రెండు సంవత్సరాల నుండి లివర్ సంబంధించిన వ్యాధితో తీవ్ర అనారోగ్యనికి గురవ్వడం జరిగింది. అబ్బాయికి ఇప్పటికే హాస్పిటల్ కోసం 5 లక్షలు ఖర్చు చేసినప్పటికీ వ్యాధి పూర్తి నయం కాలేదు ఇంకా అబ్బాయి వ్యాధి పూర్తిగా నయం కావాలంటే బెటర్ ట్రీట్మెంట్ చేయాలని 25 లక్షలు ఖర్చు అవుతుంది అని డాక్టర్ తెలిపారు. అంతా పెట్టి ట్రీట్మెంట్ చేసుకునే ఆర్థిక స్తోమత లేక పోవడంతో.చిన్న చిన్న ట్రిక్మెట్ కోసం మా సోషల్ రెస్పాన్సిబిలిటీ టీమ్ నీ రిక్వెస్ట్ చేయడంతో ఆదివారం గోపల్ దీన్నే గ్రామంకు వెళ్లి సోషల్ రెస్పాన్సిబిలిటీ తరపున 49,000/ వేల రూపాయలు సహాయం అందజేయడం జరిగింది అని సోషల్ రెస్పాన్ బిలిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమములో సంజీవ్,బెంజమేన్,నగేష,రామన్న,నాగమద్దిలేటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గూడెం గ్రామంలో బస్టాప్ వద్ద సిమెంట్ కుర్చీల ఏర్పాటు



**చిన్నంబావి, జూన్ 14 (ప్రజాజ్యోతి )**చిన్నంబావి మండలంలోని గూడెం గ్రామంలో ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాప్ వద్ద సిమెంట్ కుర్చీలను ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన మంగలి శ్రీరాములు ఇంటి సమీపంలోని బస్టాప్ వద్ద బస్సుల కోసం వేచి ఉండే వృద్ధులు,అనారోగ్యంతో బాధపడుతున్న వారు మరియు ఇతర ప్రయాణికులు కాసేపు విశ్రాంతి తీసుకునేందుకు ఈ కుర్చీలను నిర్మించారు.పుల్లూరు గ్రామానికి చెందిన దివంగత సత్యనారాయణ జ్ఞాపకార్థం ఆయన భార్య.వెంకటరమణమ్మ, కుమారులు మంగలి రాంప్రసాద్, మంగలి కుమార్, మంగలి మురళి ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం చేపట్టారు.గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేసిన ఈ కుర్చీలపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ దాతలను అభినందించారు.సామాజిక సే వా కార్యక్రమాలకు మరిన్ని దాతలు ముందుకు రావాలని గ్రామస్తులు కోరారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం తేవాలి

- **బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు పోతుగంటి బాలకృష్ణ**



**కొల్లాపూర్ జూన్ 14 ప్రజా జ్యోతి** కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో సమాజ్ పార్టీ కార్యాలయంలో ప్రైవేట్ స్కూల్ ఫీజుల విషయంపైన ప్రజా జ్యోతి పత్రిక ఇంటర్వ్యూలో బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షులు పోతుగంటి బాలకృష్ణ.రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరిగిపోతున్న ప్రైవేట్ పాఠశాలల ఫీజులను అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యా వ్యాపారమే పరమావధిగా సాగుతున్న ప్రైవేట్ విద్యాసంస్థల ధనదాహానికి సామాన్య, మధ్యతరగతి తల్లిదండ్రులు బలైపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఫీజుల పేరుతో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నాయని మండిపడ్డారు. విద్యా ప్రమాణాలను పెంచడం పక్కన పెట్టి,కేవలం లాభార్జనే ధ్యేయంగా విద్యాసంస్థలను నడుపుతున్నారని విమర్శించారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల ప్రాంగణాల్లోనే పాఠ్యపుస్తకా లు.నోట్ బుక్స్,టై, బెల్ట్,మరియు యూనిఫామ్‌లను విక్రయిస్తూ ప్రైవేట్ యాజమాన్యాలు దోపిడీకి తెరలేపుతున్నాయని మండిపడ్డారు.బయట మార్కెట్ కంటే రెట్టింపు ధరలకు ఈ వస్తువులను పాఠశాలల్లోనే కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకురావడం అన్యాయం అని ముందే ఇంతటి దోపిడీ జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఉన్న అంతర్యమేమిటని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను క్రమబద్ధీకరించడానికి తక్షణమే ఒక బలమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి.నిబంధనలు ఉల్లంఘించి స్కూల్ క్యాంపస్‌లలో పుస్తకాలు,యూనిఫామ్‌లు విక్రయిస్తున్న విద్యాసంస్థలపై అధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి.ప్రతి పాఠశాలలో ఫీజుల వివరాలనునిబంధనలను పారదర్శకంగా బోర్డులపై ప్రదర్శించేలా చూడాలి సామాన్యుడికి విద్యను దూరం చేస్తున్న ఇటువంటి వ్యాపార ధోరణిపై విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి తనిఖీ చేపట్టాలని విద్యాశాఖను ప్రజా పాలన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మైసమ్మ దేవతను దర్శించుకున్న ఎస్సై సతీష్

- **మాజీ జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య**



**కొల్లాపూర్ జోగు 14 ప్రజా జ్యోతి** కొల్లాపూర్ నియోజక వర్గం పెద్దకొత్తపల్లి మండలం చిన్న కొత్తపల్లి గ్రామ చివర్లో ఉన్ననైనా పల్లి మైసమ్మ దేవతను దర్శించుకున్న ఎస్సై సతీష్. మైసమ్మ దేవత దగ్గరకు రైతుల రాకతో కళకళలాడుతున్న నాయనోని పెల్లి మైసమ్మ దేవత అలాగే మృగశిర కార్తి వచ్చిన సందర్భంగా ఆదివారం రోజు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ భక్తులు వారితో ఉన్నారు.

## రేపటి నుంచి తల్లిదండ్రులు పిల్లల్ని బడికి పంపుతున్నారా....



**కొల్లాపూర్ జూన్ 14 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్రంలో సోమవారం నుంచి స్కూళ్లు ప్రారంభం రేపు తల్లిదండ్రులు పిల్లల్ని స్కూల్ కి పంపుతున్నారా ఈనెల 12 వరకు సమ్మర్ హాలిడేస్ ఉండగా ఎండల ఎక్కువ తీవ్రత ప్రభావం ఉండడం వలన ప్రభుత్వం ఇవ్వాళ వరకు సెలవులు పొడిగించింది, రేపు విద్యార్థులు బడి బాట పట్టాలి. అయితే సోమవారం అమావాస్య కావడంతో వలన తల్లిదండ్రులు బడికి పిల్లలను పంపడానికి సంకోచిస్తున్నారు. మరసటి రోజు మంగళవారం కాబట్టి మంచి రోజు కాదని ఇంకొంతమంది పిల్లల తల్లిదండ్రులు భావిస్తున్నారు, మొత్తానికి బుధవారం రోజు మంచి రోజు అని పిల్లలను బడికి పంపాలి అని ఆలోచిస్తున్న తల్లిదండ్రులు. ఇలా సెంటిమెంట్లతో ఎంతమంది తల్లిదండ్రులు ఉన్నారు తెలియదు కానీ పిల్లలను బడికి పంపిస్తున్నారా లేదా అనే సందేహాలు చాలామంది లోపల గా అలజడిగా రేపుతున్నాం,మంతనాలుగా చాలా మందిలో చర్చలుగా మాట్లాడుకుంటున్న పిల్లల తల్లిదండ్రులు.

## మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బొక్కల హర్షవర్ధన్ రెడ్డి



**నారాయణపేట ప్రతినిధి జూన్ 14 (ప్రజా జ్యోతి)** నారాయణ పేట జిల్లాలోని మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పూసల్పాడు గ్రామానికి చెందిన బొక్కల హర్షవర్ధన్ రెడ్డి ఎన్నికైనట్లు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నిక పట్ల మరికల్ మండలంలోని ప్రతి గ్రామ ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు, గ్రామాల ప్రజాప్రతినిధులకు, కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి మాజి కాంగ్రెస్ పార్టీ పేట జిల్లా అధ్యక్షులు శివకుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలను ఆయన తెలిపారు.

## నారాయణపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కోట్ల రవీందర్ రెడ్డి నియామకం



**నారాయణపేట ప్రతినిధి జూన్ 14 (ప్రజా జ్యోతి)** నారాయణపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా లో వివిధ మండలాల అధ్యక్షులతో పాటు నారాయణపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోట్ల రవీందర్ రెడ్డి నియమించింది నారాయణపేట మండల జాజాపూర్ గ్రామానికి చెందిన కోట్ల రవీందర్ రెడ్డి కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించింది, దీంతో చాలామంది యువత నాయకులకి కాంగ్రెస్ పార్టీలో యువతకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు అలాగే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నియమించినందుకు, పార్టీకి పెద్దలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పిసిసి మహేష్ అధ్యక్షుడు కుమార్,ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి కు,ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,తనపై నమ్మకం ఉంచి పదవిని ఇచ్చినందుకు బాధ్యతగా నిర్వర్తించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు

# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీ అరికట్టేందుకు ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి : మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్

**మహబూబ్‌నగర్, జూన్ 14 ( ప్రజా జ్యోతి బ్యూరో )** రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలు ఫీజుల పేరుతో సాగిస్తున్న దోపిడీని అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణమే సమగ్ర ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని టీఆర్ఎస్ పార్టీ జిల్లా ఇన్‌చార్జి మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చిన ప్రైవేట్ విద్యాసంస్థలు సామాన్య, మధ్య తరగతి కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని ఆయన విమర్శించారు. అడ్మిషన్ ఫీజులు, ట్యూషన్ ఫీజులు, ప్రత్యేక ఫీజుల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తూ తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. విద్యా ప్రమాణాల పెంపుపై దృష్టి పెట్టాల్సిన యాజమాన్యాలు కేవలం లాభాలే లక్ష్యంగా వ్యవహరిస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులను




ఆర్థికంగా దోచుకుంటున్నాయని అన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా పాఠశాలల ప్రాంగణాల్లోనే పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు, టైలు, బెల్టులు విక్రయిస్తూ బహిరంగ దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు. బయట మార్కెట్లో తక్కువ ధరలకు లభించే వస్తువులను పాఠశాలల్లో అధిక ధరలకు కొనుగోలు చేయాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకురావడం అన్యాయమని పేర్కొన్నారు. ఇది విద్యా రంగంలో కొనసాగుతున్న సంఘటిత దోపిడీకి నిదర్శనమని అన్నారు. ఇంత పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తనిఖీలు నిర్వహించకుండా, ఫిర్యాదులను పట్టించుకోకుండా ఉండటంతో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు మరింత నిర్భయంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేసి ప్రతి పాఠశాల ఫీజు నిర్మాణాన్ని పారదర్శకంగా ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే పాఠశాల ప్రాంగణాల్లో పుస్తకాలు, యూనిఫాంలు విక్రయిస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సామాన్య ప్రజల పిల్లలకు విద్య అందని ద్రాక్షగా మారుతున్న ఈ పరిస్థితిని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. విద్య హక్కు కానీ వ్యాపారం కాదని, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడే ప్రైవేట్ విద్యా మాఫియాపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్ పేర్కొన్నారు.

# ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం రైతులు సద్వినియోగం చేసుకోవాలి......

- భారతీయ జనతా పార్టీ సింగోటం గ్రామ డిప్యూటీ సర్పంచ్ తమటం సాయి కృష్ణ గౌడ్.....

**కొల్లాపూర్ జూన్ 14 ప్రజా జ్యోతి** కొల్లాపూర్ పట్టణ పరిధిలో ఉన్న గ్రామాలలో రైతులు పంట సాగు చేసే రైతులకు అందరికీ ప్రధానమంత్రి స్కీంను సద్వినియోగం చేసుకోవాలని సింగోటం గ్రామ ఉపసర్పంచ్ తమటం సాయి కృష్ణ గౌడ్ పట్టణ పరిధిలో ఉన్న భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ప్రజా జ్యోతి పత్రిక ఇంటర్వ్యూలో మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం అనేక పథకాలను అమలు చేస్తోంది పీఎం కిసాన్ పథకం ద్వారా ప్రతీ ఏడాది రూ.6 వేల ఆర్థిక సాయం అందిస్తున్న విషయం తెలిసిందే. దీంతో పాటు బీమా సబ్సిడీ పథకాలను కూడా ప్రవేశపెట్టింది అయితే చాలామందికి వీటి గురించి అవగాహన లేదు. కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం అనేక పథకాలను అమలు చేస్తున్న విషయం తెలిసిందే.



అందులో ఒక పథకం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన. ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతుల పంటకు నష్టం జరినప్పుడు కేంద్రం ఈ స్కీమ్ ద్వారా పరిహారం అందిస్తుంది. వర్షాలు, వరదలు, భూకంపాలు లాంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయినప్పుడు కేంద్రం ఆర్థిక సాయం అందిస్తోంది. 2016లో మోదీ ప్రభుత్వం ఈ స్కీమ్‌ను ప్రారంభించింది.ఇప్పటివరకు చాలామందికి రైతులు దీని వల్ల ప్రయోజనం పొందారు. ఈ స్కీమ్ ద్వారా రైతులు కొంత మొత్తం ప్రీమియం చెల్లిస్తే కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు మిగతా ప్రీమియంను భరిస్తాయి.అతి తక్కువ ప్రీమియంతో పంట బీమా అతి తక్కువ ప్రీమియంతో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా రైతులు తమ పంటకు బీమా పొందవచ్చు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులకు అండగా నిలిచేందుకు ఈ స్కీమ్ ప్రవేశపెట్టారు. అకాల వర్షాల వరదల వల్ల దేశవ్యాప్తంగా రైతుల పంటకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. రైతులు తాము పండించిన పంట నష్టపోతున్నారు. దీని వల్ల పంటపై పెట్టిన పెట్టుబడి మొత్తం వృథా అవుతుంది దీంతో రైతులను అలాంటి సమయాల్లో ఆదుకునేందుకు ఉద్దేశించిన పథకమే ఇది. కేవలం రైతుల కోసం మాత్రమే ఈ పథకం ప్రవేశపెట్టారు. రైతులు అతి తక్కువ ప్రీమియం చెల్లిస్తే సరిపోతుంది ఖరీఫ్ సీజన్‌లో 2 శాతం, రబీ సీజన్ 1.5 శాతం, వాణిజ్య పంటలకు 5 శాతం మాత్రమే ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. మిగతా ప్రీమియంను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి చెల్లిస్తాయి. బీమా వేటికి వర్తిస్తుంది వరదలు, తుఫాన్లు, కరువు, తెగుళ్లు, అకాల వర్షాలు, సహజ విపత్తుల వల్ల జరిగే నష్టాలకు వర్తిస్తుంది. ఇక పంట కోసాక పొలంలో ఆరబెట్టినప్పుడు 14 రోజులు వరకు జరిగే నష్టాలకు కూడా వర్తిస్తుంది. నష్టాన్ని అంచనా వేశాక కేవలం 15 రోజుల్లోనే క్లెయిమ్ చెల్లిస్తారు. రైతులు రూ.76 ప్రీమియం చెల్లిస్తే రూ.38 వేల వరకు బీమా కవరేజీ లభిస్తుంది. ప్రస్తుతం తెలంగాణలో ఈ పథకం అమల్లో ఉంది దీంతో రైతులు స్వచ్ఛందంగా ఈ స్కీమ్‌లో చేరవచ్చు. రైతులు ఈ పథకంలో చేరి లబ్ది పొందాల్సిందిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవగాహన కల్పిస్తున్నారు. పంట నష్టపోయినప్పుడు మీకు పరిహారం అందుతుంది. దీని వల్ల మీ నష్టం కొంతవరకు తగ్గుతుంది దీంతో రైతులకు ఎంతో ఉపయోగపడే పథకంగా దీనిని చెప్పవచ్చు.

## రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ శిక్షణ శిబిరంలో పాల్గొన్న ఏపీ మిథున్ రెడ్డి

**మహబూబ్ నగర్, జూన్ 14 ( ప్రజా జ్యోతి బ్యూరో )** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఏనుగొండలో ఉన్న ఓం కన్వెన్షన్ హాల్ లో స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో, డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ అధ్యక్షతన రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ (ఆర్ జీపీఆర్ ఎస్) ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, సర్పంచులు, డీసీసీ కమిటీ సభ్యులకు నిర్వహించిన ఒకరోజు అవగాహన, శిక్షణ శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డితో పాటు డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, ఆర్ జీపీఆర్ ఎస్ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇన్ చార్జి సుభాష్ యాకర్, ట్రైనర్లు రాము, కరుణాకర్ రెడ్డి, తమిళనాడు సీనియర్ ట్రైనర్ సతీష్ పాల్గొన్నారు. శిక్షణ శిబిరంలో నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు, సర్పంచులకు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, స్థానిక ప్రజాప్రతినిధుల విధులు, బాధ్యతలు, ప్రజా సేవలో అనుసరించాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలతో మరింత సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసిన కార్పొరేటర్లు, సర్పంచులు, నాయకులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు గోనెల శ్రీనివాస్, డీసీసీ ఉపాధ్యక్షుడు చంద్రకుమార్ గౌడ్, హన్వాడ మండల అధ్యక్షుడు మహేందర్, అజ్మత్ అలీ, సాయిబాబా, రాములు యాదవ్, మాజీ కౌన్సిలర్ రామకృష్ణ, దోమ పరమేష్, చందు యాదవ్ తో పాటు వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, సర్పంచులు, డీసీసీ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.